RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 294 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ ఆదివారం 30 జూన్ 2024

# విశ్వ విజేత భారత్..!

## టీ20 వరల్డ్ కప్ విజేతగా అవతరించిన రోహిత్ సేన

### ఫైనల్లో 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం
### అద్భుతంగా బౌలింగ్ చేసిన హార్దిక్ పాండ్యా, బుమ్రా



**ఆంధ్ర ప్రగతి జూన్ 29:**

రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ప్రపంచ విజేతగా అవతరించింది. సస్పెన్స్ థ్రిల్లర్ తలపించిన ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాను ఓడించి ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024ను సగర్వంగా ఒడిసిపట్టింది. వెస్టిండీస్ లోని బ్రిడ్జిటౌన్ లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించి చాంపియన్ గా నిలిచింది.
ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు చేయగా... ఛేదనలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసింది.ఓ దశలో హెన్రిచ్ క్లాసెన్ భయపెట్టినా... హార్దిక్ పాండ్యా సమయోచితంగా బౌలింగ్ చేసి మ్యాచ్ ను మలుపుతిప్పాడు. క్లాసెన్ ను హార్దిక్ పాండ్యా అవుట్ చేయడమే మ్యాచ్ లో టర్నింగ్ పాయింట్ అని చెప్పాలి. క్లాసెన్ 27 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 52 పరుగులు సాధించాడు. చివరి ఓవర్లో దక్షిణాఫ్రికా విజయానికి 6 బంతుల్లో 16 పరుగులు కావాల్సి ఉండగా... మరోసారి బంతిని అందుకున్న హార్దిక్ పాండ్యా... ఆ ఓవర్ ను అద్భుతంగా విసిరి టీమిండియాకు చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని ఖరారు చేశాడు. ఆ ఓవర్లో తొలి బంతికి మిల్లర్ భారీ షాట్ కొట్టగా, బౌండరీ లైన్ వద్ద సూర్యకుమార్ యాదవ్ అద్భుత రీతిలో పట్టిన క్యాచ్ మరో మేలిమలుపు అయింది. ఆ క్యాచ్ ను వదిలి ఉంటే సిక్సర్ అయ్యేది. అదే ఓవర్లో రబాడా కూడా అవుట్ కావడంతో దక్షిణాఫ్రికా కథ దాదాపుగా ముగిసింది! మొత్తమ్మీద ఆ ఓవర్లో రెండు వికెట్లు తీసిన పాండ్యా 8 పరుగులే ఇచ్చాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ చూస్తే... ఓపెనర్ క్వింటన్ డికాక్ 39, ట్రిస్టాన్ స్టబ్స్ 31, డేవిడ్ మిల్లర్ 21 పరుగులు చేశారు. టీమిండియా బౌలర్లలో హార్దిక్ పాండ్యా 3, అర్షదీప్ సింగ్ 2, జస్ప్రీత్ బుమ్రా 2, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు. మధ్యలో బుమ్రా బౌలింగ్ చేసిన తీరు సూపర్బ్. కీలక దశలో పరుగులు ఇవ్వకుండా కట్టడి చేసి మ్యాచ్ ను భారత్ వైపు తిప్పాడు. డాట్ బాల్స్ వేసి దక్షిణాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టాడు. మిగతా పనిని హార్దిక్ పాండ్యా పూర్తి చేశాడు.
అంతకుముందు, టీమిండియా ఇన్నింగ్స్ లో కోహ్లీ బ్యాటింగ్ హైలైట్ గా నిలిచింది. 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన టీమిండియా ఈ మ్యాచ్ లో పోరాడదగ్గ స్కోరు సాధించిందంటే అందుకు కారణం కోహ్లీ పట్టుదలే. కోహ్లీ 59 బంతుల్లో 76 పరుగులు చేయగా, అక్షర్ పటేల్ 47, శివమ్ దూబే 27 పరుగులతో రాణించారు. ఎంతో విలువైన ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లీకే 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఇచ్చారు.

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం..!

## జగన్ పాలనలో ప్రజలు ఇబ్బంది పడ్డారు..
## -సీఎం నారా చంద్రబాబు నాయుడు.



-జగన్ పాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో వచ్చే వినతులు చూస్తే అర్థమవుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు.
-గత ప్రభుత్వం సరిగా చేయలేదు కాబట్టే, ఇన్ని సమస్యలతో ప్రజలు పోటెత్తుతున్నారని వెల్లడించారు.



మిగతా 2లో

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 29:
5 ఏళ్లు ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో వచ్చే విజ్ఞాపనలు చూస్తే అర్థమవుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్?లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతులు వెల్లువెత్తాయి. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పార్టీ కార్యాలయం కిక్కిరిసింది. వచ్చిన కార్యకర్తలు, శ్రేణులు, వివిధ వర్గాల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించారు. వినతులు స్వీకరించిన అనంతరం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు.

# జూలై 1వ తేదీ సోమవారం ఉ.6 గం.లకే ఫించన్లు పంపిణీ మొదలవ్వాలి.



-ఫించన్లు పంపిణీలో నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తప్పవు.
-సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్.

2లో

## ఈవీఎం లు ట్యాంపరింగ్ జరిగితే.. వైసీపీకి 40% ఓటింగ్ ఏలా సాధ్యం..?

2లో

## నూతన టిటిడి చైర్మన్ గా అశోక గజపతిరాజు.!

# పులివెందులలో జగన్ కు భారీ షాక్ ..

## టిడిపిలోనికి వైసీపీ కౌన్సిలర్లు.!

ఆంధ్ర ప్రగతి కడప జూన్ 29: పులివెందులలో జగన్ రెడ్డికి భారీ షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. పట్టణంలో పెద్ద ఎత్తున పనులు చేయించి వాటికి బిల్లులు ఇవ్వకపోవడంతో ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని వారు ఆందోళన చెందుతున్నారు.ఇటీవల పులివెందుల పర్యటనకు వెళ్లిన జగన్ రెడ్డిని, ఆయన సతీమణి భారతిరెడ్డిని కూడా కౌన్సిలర్లు కలిసి తమ గోడు చెప్పుకున్నారు. బిల్లులు ఇప్పించకపోతే అప్పుల పాలైపోతామని ఆస్తులు అమ్మినా తీరవని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే వారికి జగన్ కానీ.. భారతి కానీ భరోసా ఇవ్వలేదు. కోర్టుకైనా వెళ్లిపోరాడదామని చెప్పి వెళ్లిపోయారు. కోర్టుకు వెళ్తే ఇక బిల్లులు రావన్న ఆందోళనకు గురవుతున్నారు. దీంతో వారంతా టీడీపీకి టచ్ లోకి వెళ్లినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ విషయం తెలియడంతో అవినాష్ రెడ్డి రంగంలోకి దిగారు. శనివారం పులివెందులలో కౌన్సిలర్లతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. వారందర్నీ ఆయన బుజ్జగించే ప్రయత్నం చేశారు. బిల్లులపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూద్దామని చెప్పారు. అవినాష్ రెడ్డి కూడా తాము ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పలేదు.




దీంతో పులివెందుల కౌన్సిలర్లు ఇబ్బంది పడుతున్నారు. వారికి రెండు వందల కోట్ల వరకూ బిల్లులు రావాల్సి ఉందని చెబుతున్నారు అంత పెద్ద మొత్తంలో పెండింగ్ పెట్టుకుని వడ్డీలు కట్టుకోలేమని కనీసం భరోసా కూడా ఇవ్వకపోవడంతో పార్టీలో ఎలా ఉండగలమని వారు అంటున్నారు. బిల్లులు ఇప్పిస్తే టీడీపీలోకి వస్తామని బీటెక్ రవికి సమాచారం పంపంతో.. వైసీపీలో హైఅలర్ట్ కనిపిస్తోంది. పులివెందుల కౌన్సిలర్లు టీడీపీలో చేరితే జగన్ పరువు పోతుంది.

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందించనున్న సీఎం చంద్రబాబు.



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 29:**
ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జులై నుంచి పెంచిన పెన్షన్లు పంపిణీ చేయనుంది. ఏప్రిల్ నుంచి పెరిగిన పెన్షన్ తో కలిపి జులై 1వ తేదీన రూ.7 వేల పెన్షన్ ఇవ్వనున్నారు. సచివాలయ సిబ్బంది పెన్షనర్ల ఇళ్లకు వెళ్లి రూ.7 వేలు అందించనున్నారు.
కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో జులై 1వ తేదీన చంద్రబాబు పెన్షనర్ల ఇళ్లకు వెళ్లనున్నారు. పెంచిన పెన్షన్లను వారికి తన చేతుల మీదుగా అందించనున్నారు. ఓ సీఎం పెన్షనర్ల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేయడం దేశంలోనే ఇది తొలిసారి. ఈ సందర్భంగా, సీఎం చంద్రబాబు పెన్షన్ అందించడమే కాకుండా, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నారు.

# నూతన టిటిడి చైర్మన్ గా అశోక గజపతిరాజు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 29:



తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేత అశోక్ గజపతిరాజు ని కీలక పదవి వరించబోతోంది.టీటీడీ చైర్మన్ పదవి రేసులో చాలామంది పేర్లు వినిపిస్తున్నా కేంద్ర పౌర విమానయాన శాఖ మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు అందరికంటే ముందున్నట్లు సమాచారం.విజయనగరం రాజకుటుంబం వారసుడైన అశోక్ గజపతి రాజుకు ఈ పదవి కేటాయించేందుకు చంద్రబాబు ఆసక్తి కనబరుస్తున్నట్టుగా తెలుస్తోంది.అశోక్ గజపతి రాజు వివాదరహితుడు, ధార్మిక కార్యక్రమాల గురించి తెలిసిన వ్యక్తి కావడంతో ఆయన వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం ఉంది.అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేత. విజయనగరం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా,విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఒకసారి ఎంపీగా గెలిచారు. అశోక్ గజపతి రాజు తన తండ్రి పీవీజీ రాజు బాటలోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయన తొలిసారిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటీ నుంచి అశోక్ గజపతి రాజు పార్టీలో కొనసాగుతున్నారు.1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు రెండవసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా విజయనగరం నుంచి పోటీ చేసి విజయం సాధించారు.2004లో అశోక్ గజపతిరాజు ఓటమి పాలవగా 2009లో తిరిగి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా కూడా ఆయన పనిచేశారు.

2014లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచి ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు.2018లో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చేవరకు ఆయన కేంద్ర మంత్రిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలో నిలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.2024 ఎన్నికల సమయంలో ఆయన పోటీకి ఆసక్తి చూపకపోవడంతో కుమార్తె అదితి గజపతిరాజు బరిలో నిలిచి విజయం సాధించారు.పార్టీలో సీనియర్ అయిన అశోక్ గజపతిరాజు అయితే టీటీడీ చైర్మన్ పదవికి న్యాయం చేయగలరని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఈ కీలక పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం.!

***(మొదటి పేజి తరువాయి)*** ప్రజా సమస్యలు ఎన్నో ఉన్నాయి, వాటన్నింటినీ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు.గత ప్రభుత్వం సరిగా చేయలేదు కాబట్టే, ఇన్ని సమస్యలతో ప్రజలు పోటెత్తుతున్నారని, వీరందరి ఇబ్బందులు చూస్తుంటే ఎంతో బాధనిపిస్తోందని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి త్వరలోనే ఓ ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తానని అన్నారు. పార్టీ కార్యాలయంలో కూడా ప్రజా సమస్యలు గుర్తించి వాటికి సత్వర పరిష్కారం లభించేలా వచ్చే వారం నుంచీ చర్యలు చేపడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. వివిధ వర్గాల నుంచీ వచ్చిన అనేక విజ్ఞాపనలు సీఎం స్వీకరించారు.చెమటతో తడిచిపోతూ కూడా ప్రజా వినతులు తీసుకునేందుకు చంద్రబాబు ఎక్కువ సమయం కేటాయించారు. గత అయిదేళ్లు జగన్ ప్రభుత్వం దెబ్బతిన్న రహదారుల గుంతలు కూడా పూడ్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు వర్షాకాలం ప్రారంభమవటంతో దెబ్బతిన్న రహదారులతో ప్రజలు నరకం చూస్తున్నారని అన్నారు. మరి కొద్ది రోజుల్లో దెబ్బతిన్న రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం కూడా వెంటనే చేపడతామని సీఎం చంద్రబాబు తెలిపారు.




# ఏపీలో శాసనమండలి రద్దు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 29:

ఏపీలో శాసనమండలిని రద్దు చేస్తారా? ఆ దిశగా చంద్రబాబు ప్రయత్నిస్తున్నారా? వైసిపి ఆధిపత్యాన్ని గండి కొట్టాలంటే అదే మార్గమా?లేకుంటే ఇబ్బందికర పరిణామాలు తప్పవా? కీలక బిల్లులకు మోక్షం రాదా? అందుకే రద్దు చేయడం ఉత్తమమని భావిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రద్దు కంటే శాసనమండలిని అచేతన అవస్థలో పెట్టేందుకు ప్రయత్నిస్తారన్న టాక్ ప్రారంభమైంది. శాసనమండలిలో వైసీపీ ది స్పష్టమైన మెజారిటీ. 38 మంది వరకు ఎమ్మెల్సీలు వైసీపీకి ఉన్నారు. అందుకే జగన్ సైతం శాసనమండలిపై ధీమాతో ఉన్నారు. శాసనసభలో సంఖ్యా బలం లేకపోయినా.. శాసనమండలిలో అధికార పార్టీకి చెక్ చెప్పొచ్చని భావిస్తున్నారు. అందుకే ఓటమి ఎదురైన తర్వాత ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితోనే రాజకీయం నడపాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యారు. అసెంబ్లీలో మనం లేకున్నా.. మండలిలో మనోళ్లే ఉంటారని.. వారే చూసుకుంటారని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అంటే అసెంబ్లీలో దక్కని అధికారాన్ని.. పరోక్షంగా మండలిలో వినియోగించుకునేందుకు వైసిపి ప్రయత్నిస్తుందన్నమాట.2019 ఎన్నికల్లో 151 స్థానాలతో విజయం సాధించింది వైసిపి. కానీ శాసనమండలిలో మాత్రం ఆ పార్టీకి ప్రాతినిధ్యం అంతంత మాత్రమే. దీంతో కీలక బిల్లులను అప్పట్లో అడ్డుకోగలిగింది టిడిపి. అందుకే ఏకంగా మండలిని రద్దు చేసేందుకు నిర్ణయించారు జగన్. కానీ కేంద్రం అనుమతించకపోవడంతో ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు అదే శాసనమండలిలో వైసిపి ప్రాతినిధ్యం పెరిగింది. శాసనసభలో అంతులేని మెజారిటీతో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమికి శాసనమండలిలో తగినంత ప్రాతినిధ్యం లేదు. దీంతో కీలక బిల్లులుగా భావిస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అమరావతి నిర్మాణానికి సంబంధించిన మరికొన్ని బిల్లులు, ఆర్ ఫైవ్ జోన్లో పేదలకు ఇచ్చిన ఇళ్ళను కూడా రద్దు చేయడం.. వంటి వాటిపై బిల్లులు తీసుకొచ్చే అవకాశం ఉంది. కానీ శాసనమండలిలో వీటికి బ్రేక్ పడనుంది. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి బిల్లును ఇక్కడ అడ్డుకునేందుకు అవకాశం మెండుగా కనిపిస్తోంది. అందుకే మండలిని రద్దు చేయాలన్న వాదన వినిపిస్తోంది. కూటమిలో సైతం బలమైన చర్చ సాగుతోంది. కానీ వచ్చే మూడేళ్లలో శాసనమండలిలో వైసిపి సంఖ్యాబలం తగ్గుతుంది. కూటమి సంఖ్యా బలం పెరుగుతుంది. అందుకే మండలిని రద్దు చేయడం కంటే.. సుప్త చేతనావస్థలో ఉంచేందుకు చూడాలని భావిస్తోంది. దీనిపై న్యాయ నిపుణుల సలహాలను చంద్రబాబు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి కొద్ది రోజుల్లో శాసనమండలిపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# జూలై 1వ తేదీ సోమవారం ఉ.6 గం.లకే ఫించన్లు పంపిణీ మొదలవ్వాలి.

ఆంధ్ర ప్రగతి అమరావతిజూన్29: రాష్ట్రంలో జూలై 1వ తేదీన ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఫించన్ల పంపిణీపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జులై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మంది వివిధ ఫించన్ దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి 4 వేల 399.89 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర విభాగాల సిబ్బంది సేవలను కూడా వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లు ఎంపిడిఓ,మున్సిపల్ కమీషనర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.

ఈప్రభుత్వ మొదటి అత్యంత ప్రతిష్టా త్మకమైన కార్యక్రమం కావున ఫించన్లు పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు.జూలై 1వ తేదీన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గం.లకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వ్రాసిన లేఖను కూడా ఫించన్ దారులకు తప్పక అందించాలని సిఎస్ స్పష్టం చేశారు.

జూలై 1వ తేదీన నూరు శాతం ఫించన్లు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని మొదటి రోజే 95 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్లకు స్పష్టం చేశారు.అలాగే ఫించన్ల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు 11 కేటగిరీలలో ఫించన్ దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెల ఫించన్ 4వేల రూ.లతో కలిపి పంపిణీ చేయాలని సిఎస్ ఆదేశించారు.

ఫించన్లు పంపిణీకి సంబంధించి ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా విత్ డ్రా చేసుకోవాలని సిఎస్ స్పష్టం చేశారు.ఎక్కడైనా ఏ బ్యాంకైనా డబ్బును శనివారం రాత్రికి ఇవ్వలేకుంటే అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి ఉంచి సంబంధిత ఫించన్ల సొమ్ము మొత్తాన్ని డ్రా చేసి ఇవ్వాలని బ్యాంకులకు స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి సంబంధిత లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు(ఎల్డియం)వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు.

ఈసమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్

మాట్లాడుతూ ఫించన్లు పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం నూతన యాప్ ను పంపడం జరిగిందని దానిని అందరు పింఛన్ పంపిణీ అధికారులు డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు.ఫింఛన్ల పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని చెప్పారు.ఈవీడియో సమావేశంలో గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ యం.శివ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి.సత్య నారాయణ,వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఈవీఎం లు ట్యాంపరింగ్ జరిగితే.. వైసీపీకి 40% ఓటింగ్ ఏలా సాధ్యం..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 29:

ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందంటూ వైసీపీ నేతలు ఇంకా, ఇటీవలి ఎన్నికలపై కామెంట్లు 'పాస్' చేస్తూనే వున్నారు.. ప్రజలు తమని ఫెయిల్ చేశారని అర్థం చేసుకోకుండా.!ఓ వైపు, దారుణ పరాజయం పాలైనా, 40 శాతం ఓట్లు వచ్చాయని చెబుతూనే.. ఇంకో వైపు ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని వైసీపీ గగ్గోలు పెడుతున్న తీరు అందర్నీ విస్మయానికి గురిచేస్తోంది.



2019 ఎన్నికల్లో కూడా అప్పటి అధికార పార్టీకి దాదాపు 40 శాతం ఓట్లు వచ్చాయ్.. 23 సీట్లు మాత్రమే వచ్చాయ్. ఇప్పుడు వైసీపీకి కూడా దాదాపు అవే 40 శాతం సీట్లు వచ్చాయ్.. సీట్ల సంఖ్య మాత్రం 11కి పడిపోయింది.

ఎన్నికల్లో గెలుపోటములకు మధ్య తేడా ఒక్కోసారి పది పాతిక ఓట్లు కూడా వుండొచ్చు. అదే నంబర్ గేమ్ అంటే.! ఆ లెక్కన గెలిచే పార్టీకీ ఓడిపోయే పార్టీకీ మధ్య మొత్తంగా ఓ పది వేల ఓట్లు తేడా వున్నా.. ఆశ్చర్యపోవాల్సిన పని వుండదు.

'మీకూ మాకూ తేడా ఒకటిన్నర శాతమే..' అని ఒకప్పుడు వైసీపీ, అప్పటి అధికార టీడీపీ మీద గుస్సా అయిన సందర్భాలూ వున్నాయ్. ఇప్పుడు ఓట్ల శాతంలో తేడా కాస్త ఎక్కువే కనిపిస్తోంది కదా.! కాస్త కాదు, చాలానే తేడా వుంది. దాంతో, సీట్ల సంఖ్యలో కూడా చాలా తేడా వుంటుంది.

ప్రజలు తమను ఈడ్చి కొట్టారన్న విషయాన్ని వైసీపీ ముందుగా అర్థం చేసుకోవాలి. అది మానేసి, ఈవీఎంల మీద ఆరోపణలు చేస్తే, వైసీపీ ఎప్పటికీ పుంజుకుని, నిలబడే పరిస్థితి వుండదు. పైగా, ఈవీఎంల మీద ఆరోపణలు చేస్తూ, కేంద్రంలో అధికారంలో వున్న ఎన్డీయే కూటమికి లోక్ సభలో వైసీపీ మద్దతివ్వడాన్ని ఎలా చూడాలి.?

ఎన్డీయే అంటే కేవలం బీజేపీ మాత్రమే కాదు, అందులో టీడీపీ, జనసేన కూడా వున్నాయి. అంటే, పరోక్షంగా టీడీపీ, జనసేనలకి కూడా వైసీపీ రాజకీయంగా మద్దతిస్తోందన్నమాట. మరి, ఈవీఎంల మీద ఆరోపణలు దేనికి.? ఎవర్ని మభ్యపెట్టడానికి.? 40 శాతం ఓట్లు.. 10 శాతానికో ఐదు శాతానికో పడిపోకూడదనుకుంటే, వైసీపీ.. ఇకనైనా పనికిమాలిన ఆరోపణలు పక్కన పడేసి, బాధ్యగా ప్రవర్తించాలి.

ఒక్కటి మాత్రం నిజం.. ఈవీఎం ట్యాంపరింగ్‌కి అవకాశమే వుంటే, తిరుపతి లోక్ సభ నియోజకవర్గాన్ని బీజేపీ గెలుచుకునేదే.! అసలు వైసీపీకి ఒక్క అసెంబ్లీ సీటుగానీ, ఒక్క లోక్ సభ సీటుగానీ దక్కేది కాదు. వైసీపీకి ఐదారు శాతం ఓట్లు కూడా వచ్చేవి కావు మొత్తంగా.! ఈ వాస్తవాన్ని వైసీపీ ఎంత త్వరగా అర్థం చేసుకుంటే అంత మంచిది.

# తిరుమల కొండపై లెక్కకు మించి పాపాలు..

## చంద్రబాబు ప్రభుత్వం పరిష్కరించగలదా..?

ఆంధ్ర ప్రగతి తిరుపతి జూన్ 29:

ఐదేళ్లలో తిరుమల కొండపై లెక్కకు మించి పాపాలు. వసతి గదుల నుంచి దర్శనం టికెట్ల వరకు అంతా రాజకీయం. అవినీతే రాజ్యం. శారదా పీఠానికి ప్రభుత్వ భూములను మిఠాయిల్లా పంచిపెట్టారనే ఆరోపణలు. కాల్వను కబ్జా చేసి నిర్మాణం చేపట్టారని ఆగ్రహాలు. ఇంతకీ తిరుమల కొండపై ఐదేళ్లపాటు ఏం జరిగింది? వాటన్నింటిని చంద్రబాబు ప్రభుత్వం ఎలా సెట్ చేయగలదా? వడ్డించేవాడు మనవాడైతే.. పంక్తిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదు. మనకు రావాల్సినవి వస్తాయి. రావనుకున్నాయి కూడా వస్తాయి. ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ శారద పీఠం. ఆ పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి విశాఖ శారదాపీఠం అధిపతి.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ వెలుగు వెలిగిన స్వామిజీ స్వరూపానందేంద్ర. ఆ సమయంలో ఎంత పేరు వచ్చిందో.. ఇప్పుడు అంతకంటే ఎక్కువ వివాదాలను ఎదుర్కొంటున్నారు. కారణం ఆ పీఠం దక్కించుకున్న భూములు.. వారికున్న పొలిటికల్ లింక్స్.



నిన్నటి వరకు విశాఖ భూములపై రచ్చ జరిగింది. ఈలోగా వెలుగులోకి తిరుమల భూముల అంశం వచ్చి చేరింది. ఒక్క తిరుమలే కాదు.. అమరావతిలో యాగం చేసిన ప్రదేశానికి సమీపంలో మరోచోట.. ప్రకాశం జిల్లాలో ఇంకోచోట.. భూములను కేటాయించింది జగన్ ప్రభుత్వం. దీనిపై ఆగ్రహజ్వాలలు ఎగసి పడుతున్నాయి.తిరుమలలో ధర్మ పరిరక్షణ పేరుతో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టింది శారదాపీఠం.. అయితే ఈ నిర్మాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తుందన్నది ఆరోపణలు. ఇన్నాళ్లు ఈ అక్రమాలను చూసి కూడా చూడనట్టుగా వదిలేసింది తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు. వాస్తవానికి ఏ బ్లాక్‌లో నాలుగు అంతస్థలుకు పర్మిషన్ తీసుకుని ఐదు అంతస్థులు కట్టారు.ఈ విషయంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు తిరుమల క్షేత్ర రక్షణ సమితి అధ్యక్షుడు ఓంకార్. హైకోర్ట్ పిటిషన్‌పై విచారణ చేసి కమిషన్ ఏర్పాటు చేయడం.. ఆ కమిషన్ విచారణ చేపట్టడం.. అక్రమాలు బయట పడటం.. ఇలా వరుసగా జరిగిపోయాయి. తిరుమలలో విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర చేసిన అక్రమాలపై పలువురు స్వామీజీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శారదా పీఠం మఠాన్ని స్వామీజీలు పరిశీలించారు. అక్రమ నిర్మాణాలుగా తేల్చేశారు. శారదా పీఠాధిపతి ఆక్రమించిన భూములతో పాటు అక్రమ నిర్మాణాలను తొలగించాలని వీరి డిమాండ్.ఆధ్యాత్మిక గురువులకు సంబంధించి స్వామివారికి సేవ చేసుకోవడానికి, భక్తులకు ఉపయోగపడేందుకు మాత్రమే మఠాలను కేటాయిస్తారు. కానీ వాటిని నిర్వహిస్తున్న వారు మాత్రం కొండపై పెద్ద ఎత్తున భక్తుల వద్ద దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే తిరుమలలో జనసేన నేతలతో కలిసి కిరణ్ రాయల్ పలు మఠాలను సందర్శించారు. కోట్ల రూపాయాల స్కాం జరుగుతోందని ఆరోపించారు. స్వరూపానంద స్వామి రూల్స్‌ను అతిక్రమించి స్టార్ హోటల్‌ను తలపించేలా కొండపై అక్రమ కట్టడాలను కట్టడం ఏంటని ప్రశ్నించారు. తిరుమలలోని శారదా పీఠం నిర్మాణాలను కూల్చివేయాలనే డిమాండ్లు ఎక్కువవుతున్నాయి. రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో నిర్మాణాలు ఏంటని ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. మరీ ముఖ్యంగా గోపురం కంటే ఎత్తులో భవనాలు ఎలా నిర్మిస్తారని భక్తులు మండిపడుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం శారదా పీఠంపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్యులు డిమాండ్ చేస్తున్నారు.

# జులై 1న వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలి

## వీడియో కాన్ఫరెన్స్ ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 29:
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్ లబ్ధిదారులందరికీ జులై 1వ తేదీన 100% పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు.



శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జులై ఒకటో తేదీని పూర్తిచేయాలని ఆదేశించిందన్నారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నంలోగా సంబంధిత బ్యాంకుల నుండి పెన్షన్ మొత్తాలను డ్రా చేసుకొని పంపిణీకి సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి 50 ఇళ్లకు కేటాయించిన సిబ్బందికి తగు శిక్షణ ఇచ్చి క్లస్టర్ల వారీగా సంబంధిత మొత్తము, బయోమెట్రిక్ డివైస్ యాప్, పంపిణీ చేసిన మొత్తానికి రసీదులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మ్యాపింగ్ పెండింగ్లో ఉన్న మండలాలను తక్షణమే పూర్తి చేసి మధ్యాహ్నం లోగా నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారం ఆదేశించారు. జూలై 1వ తేదీన ఉదయం 5-30 గంటలకంతా క్షేత్రస్థాయిలో ఉండి 6 గంటలకు పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన, పొరపాట్లు జరిగినా సంబంధిత సిబ్బందిపై తీవ్ర కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పెన్షన్ మొత్తంతో పాటు సీఎం గారి లేఖ ను కూడా పెన్షన్ దారులకు అందజేయాలన్నారు.పెన్షన్ల పంపిణీకి సచివాలయ ఉద్యోగులతో పాటు మండల సర్వేయర్లు, బిల్ కలెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఆర్ఐ, తదితర సిబ్బందిని నియమించామన్నారు. వీరి సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని జూలై ఒకటో తారీకు 100% పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. రెండో తేదీకి పెండింగ్ ఉంటే సంబంధిత అధికారులపై తీవ్ర చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. బ్యాంకుల నుంచి నగదులను తీసుకునేటప్పుడు తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బయోమెట్రిక్ డివైస్ లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా కేంద్రానికి తెలియజేసి సమస్యను పరిష్కరించుకొని వెళ్లాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ కు గైరాజరైన, ముందస్తు అనుమతి లేకుండా సెలవులో వెళ్లిన కొత్తపల్లి, కొలిమిగుండ్ల ఎంపీడీవోలకు షోకాజు నోటీసు జారీ చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సుబ్బారెడ్డిని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ మంజులవాణి,డీఎల్డీవో కళ్యాణి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తాసిల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెచేరువు, బైరుట్లీ చెంచు గుడేలలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరాలు

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జూన్ 29:
అడవి బిడ్డలకు వైద్య సేవలు అందించాలనే రాష్ట్ర రెడ్ క్రాస్ లక్ష్యంలో భాగంగా ఈరోజు నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు పెచ్చెరువు, బైరుట్లీ చెంచు గుడేలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ మరియు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త నిర్వహణలో కర్నూలు కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.ఈ వైద్య శిబిరాలలో బైరుట్లి ప్రాథమిక వైద్య శిబిరం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ గోపాల్, డాక్టర్ పవన్ కుమార్, కర్నూల్ కిమ్స్ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ సాయికుమార్ తదితరులు హాజరై అడవి (చెంచు) బిడ్డలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఈసీజీ, షుగరు,బిపి, గుండె పరీక్ష తదితర పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగశేషులు, ఆత్మకూరు రెడ్ క్రాస్ కన్వీనర్/న్యాయవాది చింతలయ్య, నంద్యాల మండల రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు మరియు మెడికల్ క్యాంపు కన్వీనర్ సొహెల్ డీఎఫ్ఓ రాజు నాయక్ బైరుట్లి గూడెం సర్పంచ్ గురువమ్మ ,ఫారెస్ట్ సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు, కిమ్స్ హాస్పటల్ సిబ్బంది టెక్నీషియన్స్, ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు కిమ్స్ వారి సహకారంతో మారుమూల ప్రాంతాలలో ఉన్న చెంచులకు అధునాతనమైన వైద్య పరీక్షలు చేయించడం చాలా గొప్ప విషయమని రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు.




# ఆర్వీఎఫ్ ఆవిర్భావ వారోత్సవాలను జయప్రదం చేయండి.

## వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రామినేని రాజునాయుడు.!




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 29:
రాయలసీమ ప్రాంత విద్యార్థులు , యువకుల సమస్యలపై , సీమ హక్కులకై , ఉపాధి , ఉద్యోగాల కోసం , ప్రత్యేక రాయలసీమ రాష్ట్రమే లక్ష్యంగా పోరు బాట సాగిస్తున్న రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని 11వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆర్ వి ఎఫ్ ఆవిర్భావ వారోత్సవాలను రాయలసీమ జిల్లాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు లిరాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్వీఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ రామినేని రాజునాయుడు తెలిపారు. శనివారం నాడు నంద్యాలలోని ఆర్వీఎఫ్ కార్యాలయంలో రాజునాయుడు మాట్లాడుతూ.. రాయలసీమ అస్థిత్వం కోసం , ఆత్మగౌరవం కోసం , సీమ హక్కులకై , వెనుకబాటు తనంపై పోరుబాట సాగించేందుకు 2014 సంవత్సరం జూలై 13 తేదీన నంద్యాల టౌన్ నందు ఆర్వీఎఫ్ ఆవిర్భవించిందని , ఈ 10 సంవత్సరాల కాలంలో సీమలో అనేక సమస్యలపై పోరాటం చేయడం జరిగిందని , ఎన్నో సమస్యల పరిష్కారానికై ఆర్ వి ఎఫ్ నడుం బిగించిందన్నారు. రాయలసీమ జిల్లాలలో బలమైన ఉద్యమం నడిపిన ఆర్వీఎఫ్ ఎనిమిది జిల్లాలలో ఎప్పటికప్పుడు విద్యార్థి , ప్రజా సమస్యలపై పోరాడుతున్నది. జూలై నెల 13 నుండి 18 వరకు రాయలసీమ జిల్లాలలో జరిగే ఆవిర్భావ వారోత్సవాలను జయప్రదం చేయాలని రాజునాయుడు కోరారు.

# జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తాం

## -జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 29:
గత పాలకుల నిర్లక్ష్యంతో జిల్లాలో అభివృద్ధి కుంటు పడిందని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం నంద్యాల పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ లతో కలిసి మంత్రులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు వాగ్దానం చేసిన మేరకు ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు చేసుకుంటూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల నంద్యాల పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అదనపు ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. గోరుకొల్లు రిజర్వాయర్ నుండి అదనపు పైప్లైన్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 13 లక్షల 58 కోట్ల రూపాయల అప్పు ప్రస్తుత ప్రభుత్వం మీద పెట్టిందని ఆర్థిక లోటు తీవ్రంగా ఉన్నప్పటికీ అప్పులు తీర్చడంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అన్ని వర్గాల పెన్షన్ దారులకు పెంచిన వేయి రూపాయలు మొత్తాన్ని కలిపి జూలై 1వ తేదీన ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి పెరిగిన పెన్షన్ సొమ్ము నెలకు వెయ్యి రూపాయలు చొప్పున మూడు మాసాల అరియర్స్ కలుపుకొని మొత్తం 7000 వేల రూపాయలు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నామని మంత్రి వివరించారు. గతంలో నంద్యాల జిల్లా నెలకు 65.86 కోట్ల రూపాయలు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసేవారని ప్రస్తుత జూలై మాసంలో అరియర్స్ తో కలిపి 150.23 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 2,21,240 మంది పెన్షన్దారులకు ప్రతినెల 93.14 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదల సుఖసంతోషాలను దృష్టిలో పెట్టుకొని పెన్షన్ మంజూరులపై మొట్టమొదటి సంతకం చేశారన్నారు. అలాగే రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన లాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశారన్నారు. మైనింగ్ శాఖలో అక్రమంగా ఇసుక, ప్రకృతి సంపదలను అనుమతులకు మించి త్రవ్వుకోవడం తద్వారా ప్రభుత్వానికి రావలసిన రాయల్టీకి గండి కొట్టి తీవ్రంగా నష్టపరిచారని వీటన్నిటిపై సమగ్ర నివేదికలు అధికారుల నుండి తెప్పించుకొని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ కమిటీలతో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. అటవీ ప్రాంతాల్లో కూడా కొండలను కొల్లగొట్టి, ప్రకృతి సంపదను విచ్చలవిడిగా దోచుకొని అసాంఘిక సంఘటనలకు పాల్పడిన వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. జిల్లాలో రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని అన్ని నియోజకవర్గాల్లోని శాసనసభ్యుల ద్వారా నివేదికలు తెప్పించుకొని డిపిఆర్ సిద్ధం చేసి రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థ కూడ నిర్వీర్యం అయిందని గ్రామాల్లో వీధిలైట్లు, మురుగు కాలువలు, అంతర్గత రోడ్లు లేవని.... రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. అలాగే నాబార్డ్ ద్వారా వచ్చిన 370 కోట్ల రూపాయలు ఏమయ్యాయో తెలియడం లేదని మంత్రి తెలిపారు. అలాగే రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖకు సంబంధించి గత ప్రభుత్వంలో గుత్తేదారులకు 2700కోట్ల రూపాయలు బకాయలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పార్టీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులను న్యాయబద్ధంగా పోరాటం చేసి కాపాడుకుంటామని మంత్రి వివరించారు.

# మహానందిలో వ్యక్తి మృతి.

## -మానవత్వం చాటుకున్న ఆలయ ఏఈఓ వెంకటేశ్వర్లు.

ఆంధ్ర ప్రగతి
మహానంది, జూన్ 29:
మహానందిలో చిత్తూరు జిల్లా పెద్దమంద్యం వెలిగళ్ళు గ్రామానికి చెందిన చేరుపాట్ల ముత్యాల రెడ్డి శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. కాశీ యాత్ర ముగించుకొని రెండు రోజుల క్రితం తోటి భక్తులతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులో మహానంది దేవస్థానానికి స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారు తిరుగు ప్రయాణంలో సొంత గ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఇతను తర్వాత వస్తానని చెప్పడంతో వారు వెళ్లిపోయారు. ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆలయ ఏఈవో ఓ .వెంకటేశ్వర్లు మృతుని వద్ద ఆధార్ కార్డు ఆధారంగా, వివరాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. అనంతరం ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని తరలించి, మానవత్వాన్ని చాటుకున్నారు.




# మహానందీశ్వరుని సన్నిధిలో తమిళనాడు ఐఏఎస్ అధికారి పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 29:
మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం తమిళనాడుకు చెందిన ఐఏఎస్ అధికారి మణికంఠన్ దంపతులు (నంద్యాల జిల్లా పార్లమెంట్ ఎన్నికల ఎక్స్ పెండేచర్ అధికారి)పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. విరి వెంట మహానంది తహసిల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# దుల్హన్ పథకం అమలు చేయడము శుభ పరిణామము



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 29: నంద్యాల జగజ్జనని నగర్ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ హెడ్ ఆఫీసులో మీడియా సమావేశం పెట్టడం జరిగింది ఈ సమావేశం ముఖ్య కారణం ఏమిటంటే టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఎంబడే దుల్హన్ పథకం అమలు చేయడం చాలా శుభపరిణామము సంతోషకరమైన విషయం. ముస్లిం మైనార్టీలు పడుతున్న ఇబ్బందులు గ్రహించి ఈ పథకం అమలు చేయడము ఆడబిడ్డ పిల్లలకు ఎంతో మేలు జరుగుతుంది ఒక విధంగా ఆలోచిస్తే నారా చంద్రబాబు నాయుడు పెట్టిన పథకాలు గౌరవము మరియు వారి యొక్క భద్రతకు మేలు చేకూరుస్తాయని ముస్లిం లీగ్ భావిస్తుంది. గతంలో ఆడబిడ్డ పుట్టుతే ఎంతో బాధపడే వారు ఈ రోజు ఈ పథకాలు చూసిన తర్వాత ఎంతో సంతో సిస్తున్నారు. పేపర్లో వార్తల్లో చూసేవారు ఆడబిడ్డ పుట్టిందంటే ఆ పిల్లకు చెత్త కుంపటి లో లేకుంటే కంపచెట్లలో పారేసేవారు కానీ ఈరోజు ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఆడ బిడ్డలకు ఎంతో మేలు జరుగుతుంది. కావున ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ కర్నూలు ఉమ్మడి జిల్లా మౌలానా అబ్దుల్ సలాం రషాది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు రాష్ట్ర మైనార్టీ శాఖ నాయ శాఖ మంత్రులైన ఎన్ఎండి ఫరూక్ కి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వానికి దుల్హన్ పథకం జారీ చేయండి అని ఎన్నో ధర్నాలు ప్రెస్ మీట్ లు చేయడం జరిగింది ఇవన్నీ చెవుటోని ముందర శంఖం ఊదడం అని గ్రహించి ప్రజలు జగన్మోహన్ రెడ్డి కి ఇలా బుద్ధి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో మౌలానా ఖాజా హుస్సేన్ రశాది పాల్గొనడం జరిగినది.

# లోకాయుక్తలో తప్పుడు రిపోర్ట్ సమర్పించిన సమగ్ర శిక్ష అధికారులకు చర్యలు తీసుకోవాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 29: 131 ఆల్ ఇన్ వన్ కంప్యూటర్లు ఉమ్మడి కర్నూలు జిల్లా సమగ్ర శిక్షకు 2020 సంవత్సరంలో కొన్నట్టుగా రికార్డులో ఉంది. కానీ అందులో కేవలం 108 కంప్యూటర్లు మాత్రమే సంబంధిత భవిత సెంటర్లకు, మదరసాలకు ఇచ్చినట్లు, మిగిలిన 23 కంప్యూటర్లను పంచకుండా వాటిని దుర్వినియోగం చేసిన అంశంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ గౌరవ ఏపీ లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.

జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ

21 కంప్యూటర్లు తన వద్దని ఉన్నాయని, రెండు అప్పటి సెక్షన్ ఇన్చార్జి ఆంగ్లోపాధ్యాయులు మద్దిలేటి వల్ల కనిపించకుండా పోయాయని తప్పుడు రిపోర్టు తయారుచేసి, ఒక తప్పుడు నివేదికను లోకాయుక్తలో మరియు సమగ్ర శిక్ష ఎస్పిడి, విజయవాడ వారికి సమర్పించడం జరిగిందనీ తెలిపారు.

"వాస్తవంగా ఒక కంప్యూటర్ పూర్వపు డిఇఓ సాయిరాం దగ్గర, మరొక కంప్యూటర్ పూర్వపు ఏపీసి తిలకు విద్యా సాగర్ దగ్గర ఉన్నట్లు సమగ్ర శిక్ష కర్నూలు వారి రికార్డులో ఉన్నది. అలాంటప్పుడు ఆంగ్లోపాధ్యాయులు మద్దిలేటి పై నింద వేసి అతని జీతము నుండి 1,20,000/ రికవరీ చేసి దుర్మార్గపు చర్యకు పాల్పడ్డారనీ తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ చేసిన ఫిర్యాదు మేరకు కర్నూల్ కలెక్టర్ వారు విజయవాడ సమగ్ర శిక్ష ఎస్పిడి వారు మా సమక్షంలో విచారణ చేపట్టి కనబడకుండా చేసిన 23 కంప్యూటర్ల విషయంలో విచారించి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగం చేయబడ్డ కంప్యూటర్లు రికవరీ చేయాలని, మరియు కంప్యూటర్లు పాడు చేసివుంటే, బాధ్యులనుండి డబ్బులు రికవరీ చేయాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసింది.

# ఆవ్య ప్రీస్కూల్లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 29:

నంద్యాల పట్టణంలో శ్రీనివాస్ నగర్ లో గల ఆవ్య ప్రీ స్కూల్లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జెలివి సహదేవుడు మరియు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పాఠశాల చైర్మన్ ఎస్ కొండారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ డాక్టర్స్ డే ను పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు. దేవుడు ప్రతి చోట ఉండలేడు కాబట్టి వైద్యుని సృష్టించారని వైద్య వృత్తి ఎంతో పవిత్రమైన అన్నారు. బాల బాలికలలో వైద్యుల ప్రాముఖ్యతని తెలియజేయడం రంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో అలరించారు. అనంతరం వైద్యుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రేషన్ మాఫియాపై సీఐడీ విచారణ

**: మంత్రి నాదెండ్ల**

**కాకినాడ అడ్డాగా గత ప్రభుత్వంలో కొనసాగిన దోపిడీ**

**పోర్టు నుంచి విదేశాలకు ఎగుమతి చేశారని ఆరోపణ**

**వేల కోట్లు పోగేసుకున్నారని మండిపడ్డ మంత్రి**



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 29:**

ఆంధ్రప్రదేశ్ లో కాకినాడ అడ్డగా రేషన్ మాఫియా విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి చేసి వేల కోట్లు ఆర్జించారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రెండో రోజు శనివారం కూడా సమీక్ష జరిపారు. గత ప్రభుత్వ హయాంలో దోపిడీకి కొంతమంది అధికారులు కూడా సహకరించారని విమర్శించారు. రేషన్ అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. కాకినాడలో 7615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు చెప్పారు. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరకులు వెళు _న్నాయని చెప్పారు. మంత్రి పర్యటన ఉందని తెలిసి 4 రోజులుగా అక్రమ బియ్యం తరలించారని చెప్పారు. అంతకుముందు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష జరిపి, గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. 'పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.36,300 కోట్లు అప్పు చేసింది. రైతులకు రూ.1,600 కోట్ల బకాయిలు చెల్లించకుండా వెళ్లిపోయింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై త్వరలోనే విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం. కౌలు రైతులకు మేలు చేస్తాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

# క్రిమినల్ చట్టాలు ప్రతి భారతీయ పౌరుడికి తెలిసి ఉండాలి

## -జూలై 1 నుంచి కొత్త నేరం న్యాయ చట్టాలు అమలు.



**కొమ్ము పాలెం శ్రీనివాస్**
**సోషల్ ఇంక్యుబేషన్ సెంటర్ కౌన్సిలర్.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 29:**

18 రాష్ట్రాలు7 కేంద్ర పాలిత ప్రాంతాలు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు 22 న్యాయ విశ్వవిద్యాలయాలు 142 మంది ఎంపీలు 270 మంది ఎమ్మెల్యేలు 158 సమావేశాలు 4 సంవత్సరాల సమయంమైనర్ పై అత్యాచారానికి, కుల, వర్ణ ,మూకదాటికి మరణశిక్ష. ఒకవైపు ఈ చట్టాలు తీవ్రమైన విమర్శలు, మరోవైపు పొగడ్తలు వినబడుతున్నాయి. భారతీయ నాగరికత సురక్ష సంహిత .సెక్షన్ 37 ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఒక పోలీస్ కంట్రోల్ రూమ్ స్థాపించాలి. అందులో పోలీస్ స్టేషన్లో, అసిస్టెంట్ సబ్- ఇన్స్పెక్టర్ ర్యాంక్ అధికారిని నియమించాలి .అరెస్టు చేయబడిన వ్యక్తుల పేర్లు మరియు చిరునామాలు ,ఆరోపణలు చేసిన నేరం యొక్క స్వరూపం వంటి సమాచారం బాధ్యతను వహిస్తారు. వీటిని డిజిటల్ మోడ సహా, ప్రముఖంగా ప్రదర్శించబడాలి. భారత ప్రభుత్వం 2023లో మూడు ప్రధాన క్రిమినల్ చట్టాలను సంస్కరించింది. ఒకటి ,ఐపీసీలో తీవ్ర నేరాలకు సంబంధించిన శిక్షలను కఠినంతం చేశారు .రెండు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోనడానికి కొత్త సెక్షన్లను చేర్చారు. సి ఆర్ పి సి లో, ఒకటి. కేసు విచారణ వేగవంతం చేయడానికి చర్యలు తీసుకున్నారు. రెండు .బాధితులకు తక్షణమే సహాయమందించడానికి కొత్త నిబంధనలు ప్రవేశపెట్టారు. ఎవిడెన్స్ యాక్ట్, ఒకటి .డిజిటల్ సాక్షాలను లీగల్ రికగ్నైజేషన్ ఇచ్చారు. రెండు .సాక్ష సేకరణ ప్రక్రియను సులభతరం చేశారు.

ఈ సంస్కరణలు క్రిమినల్ జస్టిస్ వ్యవస్థకు సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా ఉంచుకొని అమల్లోకి జులై 1, ,2024 నుండి అమలులోకి తీసుకొస్తున్నారు.

ఐపీసీ లో 23 అధ్యాయాలు 511 సెక్షన్లు ఉన్నాయి ,భారతీయ న్యాయ సంహిత (బిఎంఎస్) లు ఆ సంఖ్యను 356వరకు కుదించారు.

సిఆర్పిసి లో 37 అధ్యాయాలు, 484 సెక్షన్లు ఉండగా ,భారతీయ నాగరిక సురక్ష సంహిత 533 పెంచారు. (బిఎంఎస్ ఎస్). ఎవిడెన్స్ యాక్ట్ లో 167 సెక్షన్లు ఉండగా భారతీయ సాక్షి (బిఎస్ )లో 170 కి పెంచారు.

పోలీసుల తనిఖీలు ప్రక్రియలను తప్పనిసరిగా వీడియో తీయడం, దేశంలో ఎక్కడి నుంచైనా ఈ-ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం .90 రోజుల్లో ఎఫ్ఐఆర్ ను అప్డేట్ చేయడం. జీరో ఎఫ్ఐఆర్ విధివిధానాలు ఖరారు ,సివిల్ సర్వెంట్ల ప్రాసిక్యూషన్కు నిర్దిష్ట గడువులోగా అనుమతి ఇవ్వడం. ఈ చట్టాల్లో కీలకంశాలు. ఎఫ్ఐఆర్ నమోద నుంచి కేసు డైరీ వరకు, చార్జిసీట్ నుంచి న్యాయం అందే వరకు అన్ని డిజిటలైజ్ అవుతాయని 2027 నాటికి అన్ని కోర్టులోను కంప్యూటర్ కరణ జరుగుతుందన్నారు .18 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలు, సుప్రీంకోర్టు ,హైకోర్టు న్యాయమూర్తులు .22 న్యాయ విశ్వవిద్యాలయాలు .142 మంది ఎంపీలు .270 మంది ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో ప్రజలను సంప్రదించి ఈ మూడు బిల్లులు ముసాయిదాలు రూపొందించామని తెలిపారు. 158 సమావేశాలు గత నాలుగేళ్లుగా సమావేశంలో జరిపినట్లు తెలియజేస్తున్నారు. అత్యాచారాలపై కఠిన వైఖరి పెళ్లి చేసుకుంటానని, ఉద్యోగం, ప్రమోషన్లు ఇప్పిస్తామని మహిళలు లైంగికంగా లొంగదీసుకోవడం, మారుపేరుతో వ్యవహరించడం, నేరం అత్యాచారా నిందితులకు కనీసం పదేళ్లు ,గరిష్టంగా జీవిత ఖైదీ. సామూహిక అత్యాచారాలకు కనీసం 20 ఏళ్లు జైలు లేదంటే జీవించి ఉన్నంతవరకు కారాగార శిక్ష విధిస్తారు. దీనిని జీవిత ఖైదీకు పెంచవచ్చు 12 ఏళ్లకు తక్కువ వయసున్న బాలికలపై అత్యాచారానికి పాల్పడితే 20 ఏళ్లకు తక్కువ కాకుండా జైలు శిక్ష పడుతుంది. దీనిని జరిమానాతో జీవిత ఖైదీ లేదా మరణ ఖండన కూడా విధించవచ్చు .ఎవరైనా పోలీస్ అధికారి, పబ్లిక్ సర్వెంట్, సాయుధ బలగాల సభ్యుడు అత్యాచారానికి పాల్పడితే కనిష్టంగా పదేళ్లు తగ్గకుండా శిక్ష జీవిత ఖైదీ పొడిగించవచ్చు. ఎన్నికల నేరాలు ,లంచాలు, అభ్యర్థుల వ్యయంలో అవకతవకాలకు అంశాల్లో బిఎన్ ఎస్ ,లో తొమ్మిదో అధ్యాయంలో చేర్చారు. కిడ్నాప్ ,దోపిడీలు, వాహనాల దొంగతనాలు, భూకబ్జాలు, కాంట్రాక్టు హత్యలు, హత్యలు, ఆర్థిక నేరాలు పాల్పడిన అందుకు ప్రయత్నించిన, దీనివల్ల ఎవరైనా మరణించిన మరణశిక్ష లేదా జీవిత ఖైదీ తప్పదు. మరియు 10 లక్షల జరిమానా కూడా విధిస్తారు. అని క్రిమినల్ చట్టాలు తెలియజేస్తున్నాయి. కులం ,భాష ,వర్ణం, లింగం ,పుట్టిన స్థలం ,వ్యక్తిగత విశ్వాసాలతో, ఐదుగురు నుంచి ఒక బృందంగా ఏర్పడి మరో బృందంపై సాగించే నేర చర్య మూక హత్య పరిధిలోకి వస్తుంది .ఈ నేరానికి గరిష్టంగా మరణశిక్ష ,యావాజీవ దండన విధిస్తున్నట్లు క్రిమినల్ చట్టాలు, 2023 , తెలియజేస్తుంది. ఒక హిందువుకు భగవద్గీత తెలియకపోవచ్చు ?ఒక ముస్లింకు ఖురాను తెలియకపోవచ్చు? ఒక క్రిస్టియన్కు బైబిల్ తెలియకపోవచ్చు? ఒక బౌద్ధిస్ట్ కు వినయ్ పీఠిక తెలియకపోవచ్చు? ప్రతి భారత పౌరుడికి ,భారత రాజ్యాంగంతో పాటు, క్రిమినల్ చట్టాలన్నిటిని తెలుసుకోవలసినటువంటి అవసరంఉంది . ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు, చట్టాలు, తెలిసి ఉండాలి. పాఠశాలలో ప్రాథమిక హక్కులు కచ్చితంగా తెలియాలి. కంజుమర్ కోర్టు ఉందని బహుజనులకు తెలియాలి.